కథ

# జ్ఞాపకాలే ఓదార్పు

''ఏ( ఏి పార్వతీ... అంత దీర్ఘాలోచనలో ఖనిగిపోయావు?'' తన రాకను కూడా గమని చకుండా ఏదో ఆలోచిస్తున్నట్లుగా కూర్చున్న భా ని చూస్తూ అడిగాడు రాఘవరావు.

''అప్పుడే వచ్చేసారా?'' రధ్యానంగానే అడిగింది పార్వతి.

''ఆ! నువ్వు తెమ్మన్న సరుకులు అన్నీ ర్డర్ ఇచ్చివచ్చాను. డెలివరీ బోయ్ ఒక గంటలో తెచ్చిస్తాడు'' సోఫాలో విశ్రా ంతిగా కూర్చుంటూ అన్నాడు రాఘవరావు.

''హూ... !'' పార్వతి దీర్ఘంగా ఓ ని ్టూర్పు వదిలింది.

''ఏం అలావున్నావు?'' భార్య మొహ ంలోకి పరీక్షగా చూస్తూ అడిగాడు.

''ఇంకెలా వుంటానులెండి. వద్దన్నా రకుండా ఒక్కగానొక్క కూతుర్ని అమెరికా సంబంధం చేసి దూరంగా పం చేసారు. ఓ పండగాపబ్బం లేదు. ఓ అచ్చటాముచ్చట లేదు. పెళ్ళయి ఆరేళ్ళయింది. ఒక్క పండక్కయినా కూతురు, అల్లుడు కలిసి సరదాగా మనింటికి రావడం జరిగిందా?'' పార్వతి భర్తవైపు కోపంగా చూస్తూ అంది.

''బిందు దగ్గర నుండి ఫోన్ వచ్చిందా '' నవ్వుతూ అడిగాడు.

''ఇప్పుడే ఫోన్ చేసింది. సంక్రాం పండక్కి వచ్చి వెళ్ళమన్నానా? ఇప్పుడు వాళ్ళకి శెలవులుండవట. రావ కుదరదని చెప్పింది..'' పార్వతి బాధపడ్తూ చెప్పింది.

''నిజంగానే వాళ్ళకిప్పుడు శెలవులు వు పార్వతీ. అయినా అమెరికా అంటే అనకాపల్లో, ఆముదాలవలసో క ం కదా, పండగలకీ, పబ్బాలకీ, నువ్వు పిలవగానే వాళ్ళు రావడానికి'' ాఘవరావు నచ్చచెబుతున్నట్టుగా అన్నాడు.

''శెలవులు లేకపోతే, వీళ్ళే శెలవు పెట్టి ావచ్చుకదా''

''అన్నట్టు ఇన్ని సరుకులు తెప్పిస్తున్నా ). రేపు పండక్కి ఏమేం పిండివంటలు చేస్తున్నావేంటి?'' భార్య ధోరణిని ారుస్తూ అడిగాడతను.

''ఎవరి కోసం చేయాలి? మీ సుపుత్రు నా ఇంటిపట్టున వుంటాడా అంటే శెలవురోజున కూడా పెత్తనాలేనాయె. వచ కైనా ఈ పిండి వంటలు తింటాడా అంటే అదీ లేదు. ఇప్పటి వాళ్ళకన్నీ ఆ షు పిజ్జాలు, బర్గర్లు కావాలి. ఈ సున్నుండలు, అరిశెలు ఎవరికి కావాలి?' పార్వతి అక్కడి నుంచి లేచి విసవిసా లోపలికెళ్ళిపోయింది.

★★★

వంటింట్లో పని ముగించుకొచ్చి మం మీద వాలింది పార్వతి. ఏవిటో తెలియని అసహనం మనసుని స్థిమితంగా ండనివ్వడం లేదు. మంచం మీద ముళ్ళున్నట్టు, పక్కకుదరనట్టు అటూ ఇ ా కదిలింది. నిద్రొచ్చే జాడలేవీ కనిపించలేదు.

తెల్లవారితే పండుగ. ఆ సందడే లే ఇంట్లో. ఉన్న ఒక్క కూతురూ ఖండాలకావల ఎక్కడో వుంది. పండ ుకీ పబ్బాలకీ రాకపోకల్లాంటి ముచ్చట్లు లేనేలేవు.

తన చిన్నతనంలో సంక్రాంతి వస్తుంద ే ఎంత ఆనందం. స్కూళ్ళకి శెలవులివ్వడం ఆలస్యం అమ్మమ్మ ఊరుకి ప గులే పరుగులు. ఆరోజుల్లో ఆడపిల్ల పుట్టింటికి వెళ్ళడం అన్నది ఒక ముచ్చట, ఒక మధురానుభవం!

బస్టాండులో బస్సు దిగి, ఫర్లాంగు దూరం కూడా లేని ఇంటికి గూడు రిక్షాలో వెళ్తూంటే దారి పొడవునా 'ఎవరింటికీ వచ్చేది...' అనుకుంటూ ఆడవాళ్ళంతా వీధి గుమ్మాల నుంచి తొంగి తొంగి చూసేవారు. ఆప్యాయంగా పలకరించేవారు. పలకరించిన అమ్మమ్మలకి, జేజమ్మలకి, పిన్నమ్మలకీ, అత్తమ్మలకీ సమాధానం చెబుతూనే గూడు రిక్షా ముందుకు కదిలేది. రిక్షాలో కూర్చున్న అమ్మాయి మనసు సంతోషంతో పరవళ్ళు తొక్కేది.

ఇంటి ముందు ఆగిన గూడురిక్షాని పిల్లలంతా సంబరంగా చుట్టుముట్టేవారు. రిక్షాలోంచి దిగుతున్న కూతుర్ని వసారాలో నిలబడే సంబరంగా చూసేది తల్లి. వసారా స్తంభం మీదికి పాకిన కాశీరత్నం తీగ, చానాళ్ళ తర్వాత వచ్చిన ఆడపడుచుని కళ్ళింతలు చేసుకుని చూస్తూ ఆనందంతో తుళ్ళిపడేది. ఎత్తైన గడపదాటి ఇంట్లోకి అడుగుపెడ్తూనే, మురిపాల ముట్టడింపులు, పరిమళాల పలకరింపులు.

తెరిచిన వాకిళ్ళలోంచి చిరుగాలి హడావుడిగా వచ్చి అమ్మాయిని నిలువెల్లా అప్యాయంగా తడిమేది. పెరట్లోని మల్లెపొదు 'వచ్చావా తల్లీ' అంటూ పూల బాసలాడేది. చావిట్లోని లేగదూడ చెంగుచెంగున ఎగురుతూ తన హర్షాన్ని వ్యక్తం చేసేది. తను పుట్టి పెరిగిన ఇంటిని తిరిగి కళ్ళారా చూసుకుని మనసారా తిరిగి, పెళ్ళయి అత్తవారింటికి వెళ్ళాక అపాదించుకున్న గంభీరత్వాన్ని వదిలేసి, అమ్మాయి తిరిగి పసితనాల నెలవంకై గారాలుపోయేది!

అత్తవారిళ్ళలో బాధ్యతల మధ్య, ఆరళ్ళ మధ్య యాంత్రికంగా గడిచిపోతున్న జీవితంలో అప్పుడప్పుడూ వచ్చే పండగలే అమ్మాయిల్లో ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని నింపుతూ వుండేవి!

''బూరుగులు పూచాయి. భూమికొరిగాయి. మావుళ్ళు పూచాయి. మన్నుకొరిగాయి. తంగెళ్ళు పూచాయి. ధరణికొరిగాయి. తోవలెరుగా మానినారు కన్నారు.'' అంటూ ప్రకృతిలో వస్తున్న మార్పుల్ని, కదలిపోతున్న ఋతువుల్ని గమనిస్తూ పండగలకోసం, కన్నవారింటి నుంచీ పండుగ పిలుపు కోసం వేయి కళ్ళతో ఎదురుచూసేది అమ్మాయి!

ఇప్పుడో! పుట్టింటికి వెళ్దామన్న తాపత్రయం, తహతహ అమ్మాయిల్లో కనబడ్డమే లేదు. నవ సంతానం గురించి ఇక చెప్పేదేముంది? ముసలివాళ్ళ దగ్గరకి వచ్చేకంటే, ఏ కంప్యూటర్ క్లాసులకో, సమ్మర్ క్లాసులకో వెళ్ళడమే వాళ్ళకి ఆనందంగా వుంటుంది.

అప్పటికీ ఇప్పటికీ ఎంత తేడా! ఈ తేడా ఎలా వచ్చింది? ఎక్కడ నుండీ వచ్చింది? ఆలోచనల మధ్య పార్వతికి నిద్రపట్టలేదు.

★★★

సూర్యోదయానికి ముందే లేచి, తలస్నానం చేసింది పార్వతి. కురులారబెట్టుకుంటూ వీధి తలుపులు తెరిచింది.

చీకట్లు ఇంకా తొలగిపోలేదు. మసక చీకటిలో ముగ్గులేని వాకిలి బోసిగా కనిపించింది. పనిమనిషి వచ్చి, వాకిలి కడిగి ముగ్గేసేసరికి ఎనిమిదవుతుంది. 'పండుగపూట ఎనిమిదింటికా వాకిళ్ళు కడుక్కోవడం' అనుకుంటూ బకెట్టుతో నీళ్ళూ, చీపురు కట్టా తెచ్చి వాకిలి శుభ్రంగా కడిగింది.

వణికించే లేత చలిలో వంగి ముగ్గేస్తోంటే ఎప్పటివో స్మృతులు గుర్తొచ్చాయి. సంక్రాంతి నెలగంటలాంటి బాల్యాన్ని, ధనుర్మాసంలోని శీతాకాలపు ఉదయాల్ని ఎందుకో ఈవేళ మనసు మరీ మరీ నెమరేసుకుంటోంది.

సంక్రాంతి నెలపట్టిన ఆ ముప్పైరోజులూ సందడే సందడి! ఆవుపేడతో కళాపి చల్లిన వాకిళ్ళ ముందు ఆడపిల్లలంతా కలిసి పోటీలుపడి ముగ్గులేసే

వాళ్ళు. ఏ వాకిలి ముందు చూసినా తెల్లగా ుత్యాల్లా మెరిసిపోయే ముగ్గులు, ముగ్గుల మధ్య ముచ్చటగా అమరిన గొ ళ్ళు, ఇంతింత రెక్కలతో ఒయ్యా రాలుపోతూ గొబ్బిళ్ళమీద ఒదిగి కూర్చు మందారపూలు.

‘‘ఏవిటి పార్వతీ ఈ ఛాదస్తం. అంత ్ల ముగ్గేస్తే, నడుం పట్టేసి ఆనక బాధపడతావు. ఆ ముగ్గేదో పనిమనిషి వ వేసేది కదా''

పార్వతి తలెత్తి చూసింది. షాల్ కప్ప ుని వాకిట్లో నిలబడి ముగ్గువైపు చూస్తున్న భర్తని చూసి నవ్వింది.

‘‘లేచారా? వేణ్ణీళ్ళు పెట్టనా, స్నానం చేస్తారా?'' తిరిగి తలొంచుకుని ముగ్గేస్తూ అడిగింది.

‘‘నువ్వు ముందా రంగవల్లుల కార్య మం ఆపిరా. తెల్లారక ముందే, ఇంత చల్లో ముగ్గేయకపోతే కొంపలంటుక ోతాయా?'' రాఘవరావు మంద లింపుగా అన్నాడు.

పార్వతి అదేం పట్టించుకోలేదు.

పూర్తయిన ముగ్గువైపు మురిపెంగా ూస్తూ ‘‘గొబ్బిళ్ళు కూడా పెడితే నిండుగా వుండేది కదండి'' అంది.



‘‘ఆ... ఎక్కడైనా ఆవు పేడ దొరుకుతుం దేమో తట్టనెత్తిన పెట్టుకొని రోడ్లన్నీ వెతికి తెస్తాను'' రాఘవరావు కాస్త చిరాగ్గా, మరికాస్త చిలిపిగా అని లోపలికి వెళ్ళిపో యాడు.

పార్వతి నవ్వు కుంటూ లోపలికెళ్ళి పసుపు, కుంకుమ, బంతిపూలు తెచ్చి, ముగ్గుమధ్య అక్కడ క్కడ చల్లింది. కళకళలా డుతున్న వాకిలివైపు తృప్తిగా చూసుకుని లోపలి కొచ్చింది.

‘‘తెల్లవారింది కదా. మావిడా కులు కోసుకొచ్చి గుమ్మాలకి తోర ణాలు కట్టండి'' అంది బ్రెష్ చేసుకుం టున్న భర్త దగ్గరకొచ్చి.

‘‘మామిడి చెట్టెక్కి ఆకులు కొయ్య ానికి నేనింకా కుర్రాడిననుకుంటున్నావా? అయి ేవేరే మళ్ళీ మావిడాకులు కట్టడ మెందుకూ? గుమ్మాలకి చక్కగా ఆ ప్లాస్టి తోరణాలుండగా. అవి అసలైన మావిడాకుల్లాగే పచ్చగా అందంగా వు ్రయిగా..'' మొహం తుడుచు కుంటూ అన్నాడు రాఘవరావు.

‘‘ప్లాస్టిక్ తోరణాలు ఏం బావుంటాం ి మావిడాకులు కడితే వాకిళ్ళు ఎంత అందంగా వుంటాయి! అప్పుడుగానీ ఇంటికి పండగ కళరాదు. జామ కాయలు కోసే కర్ర వుందిగా, దాంతో ుగు కొమ్మలు కోసుకురండి'' భర్తకి పురమాయిస్తూ, చె ుదోపుకుని

వంటింట్లోకి వెళ్ళింది పార్వతి.

పాయసం, పులిహోర, బొబ్బట్లు చేసి, నైవేద్యం పెట్టి.. పూజ ముగించుకొచ్చి టైము చూసింది. ఎనిమిదిన్నర!

రాఘవరావు సోఫాలో కూర్చుని పేపరు చదువుకుంటున్నాడు. తలస్నానం చేసి తెల్లటి పట్టు పంచె కట్టుకున్న భర్తని చూసి సంబరపడింది. ‘పండగంటే ఇలా ప్రత్యేకంగానే వుండాలి మరి’ అనుకుంది సంబరపడుతూనే!

‘‘మీ సుపుత్రుడు ఇంకా లేవలేదా ఏంటి?'' అంటూ కొడుకు గదిలోకి తొంగి చూసింది పార్వతి.

ఇంకా ముసుగుతన్ని నిద్రపోతున్న కొడుకుని చూసి ఆమెకి చిర్రెత్తుకొచ్చింది. గబగబా మంచం దగ్గరకెళ్ళి ముసుగులాగేసింది.

‘‘ఒరేయ్ ఆనంద్, బారెడు పొద్దెక్కినా ఇంకా మంచం దిగలేదా? పండగ పూట కూడా ఇంతేనా? ప్రొద్దున్నే లేచి తలస్నానం చేస్తే మంచిదిరా నాయనా''

స్వాతి

‘‘ప్లీజ్ మమ్మీ. డోన్ట్ డిస్టర్బ్ మీ. రాత్రి ఆఫీసునుండీ వచ్చే సరికి చాలా లేటైంది కదా. నిద్ర చాల్లేదు. అయినా వున్న ఒక్క శెలవురోజూ ప్రొద్దున్నే లేవమంటే ఎలా? రోజూ

ఎలాగూ లేవక తప్పదు. ఈ వేళైనా ప్ర ంతంగా పడుకోనీ'' తిరిగి ముసుగు తన్నాడు ఆనంద్.

''పండుగ పూట కూడా బారెడు ొ క్కిన దాకా పడుకోవడం ఇదెక్కడి దరిద్రమండీ'' కోపంగా భర్త దగ్గరకొ అంది పార్వతి.

''ఆనంద్ చెప్పింది నిజమే కదా ప ్వతీ. వాడు రోజూ ఆఫీసుకి తెల్లారే లేచి పరుగులు పెడ్తాడు. ఏ రాత్రి ో ఇంటికొస్తాడు. శెలవురోజునైనా కాస్సేపు పడుకోవాలని వుంటుంది కద ' రాఘవరావు పేపర్లోంచి తలెత్తకుం డానే అన్నాడు.

''బాగానే వుంది. మీరూ వాణ్ణే సమ ్తున్నారా? అందుకే వాడు బొత్తిగా చెప్పినమాట వినడం లేదు. వాడి ఇష్టమే ష్టం'' నిష్ఠూరంగా అందామె.

''పిల్లలు మనంత ఎదిగాక వాళ్ళకి ా మనం చెప్పేదేవిటీ. వెనకటి తరం పిల్లలు కాదు వీళ్ళు. ఏది మంచో ఏది ో వాళ్ళే నిర్ణయించుకోగలరు. వాళ్ళ ఇష్టానుసారం వాళ్ళని చెయ్యనీ.''

''మీతో చెప్పడం నాదీ బుద్ధి తక్కు '' చేత్తో నుదుటి మీద చిన్నగా కొట్టు కుని వంటింట్లోకి వెళ్ళిపోయింది పార్వ

రాఘవరావు నవ్వుకుంటూ పేపరు దవడంలో మునిగిపోయాడు.

వంటింట్లో కూర్చుని కూరలు తర ుతున్న పార్వతికి ఎందుకో ఎక్కడో లోటుగా అనిపించింది. ఇంట్లో పండగ ాతావరణమే లేకుండా బోసిపోతున్న ట్టుగా తోచింది. ఏదో వెలితి. కానీ అ ఏవిటో, ఎందుకో ఆమెకు తెలియ లేదు.

తన చిన్నతనంలో సంక్రాంతి వచ్చి వంటే, ఒక్క తమ ఇంట్లోనే కాదు వూరువూరంతా ఎంత సందడిగా వుండే ! భోగి రోజు తెల్లవారుజామునే లేచి అంతా కలసి వీధిలో చేరి భోగిమంట వేసుకునేవాళ్ళు. ఆ భోగిమంటల కోసం, విరిగిపోయిన కుర్చీలు, బల్లలు కట్టెపేళ్ళు మొదలైనవన్నీ పదిరోజుల ముందు నుండే సేకరించి సిద్ధం చేసేవా . ఎగసి పడుతున్న మంటల్ని చూసి కేరింతలు కొట్టేవాళ్ళు. ఆ తర్వాత వ ్గులు, గొబ్బిళ్ళు కార్యక్రమం. అద య్యాక తలస్నానాలు. దొడ్లో గాడిపొ ్య మీద కాగపెట్టిన నీళ్ళు గంగాళా లలో తోడి, నలుగుపెట్టి తలంటిపోసేద ామ్మమ్మ. పెద్దల్లోనూ, పిల్లల్లోనూ, ముసలీముతకా అందర్లోనూ పండుగ లూకు ఉత్సాహమే.

ఇక అరిశెల కార్యక్రమం ఎంత సం ిగా సాగేది. అరడజనుమంది ఆడ వాళ్ళు చేరి కబుర్లు చెప్పుకుంటూ భ ాణాడు అరిశెలు చిటికెలో చేసేసే వారు. ఆరోజు వీధి వీధంతా నేతి అరిశెల ాసనతో ఘుమఘుమలాడేది. ఇంటి పాలేర్లకి, చాకలికి, హరిదాసులకి, జం ుయ్యలకి ప్రత్యేకించి పిండి వంటలు చేసేవారు.

'హరిలోరంగ హరి..' అంటూ చిడ లు మ్రోగిస్తూ హరిదాసు రావడం, పిల్లలంతా పోటీలుపడి హరిదాసు చెం ో ధాన్యం పోయడం-ఎంత కమ నీయ దృశ్యం! గంగిరెద్దుల సన్నాయి వే ం ఎంత శ్రావ్యంగా వుండేది! గంగి రెద్దుల మీద కప్పిన రంగురంగుల వస్త్ర ుతో, కొమ్ములకి వేసిన రంగులతో గంగిరెద్దులు చిత్రవర్ణ సమ్మేళనంతో ఎంత సుందరంగా వుండేవి!

సాయంకాలమైతే ఇక చెప్పక్క ర్లేదు. బొమ్మల కొలువులు, భోగి పళ్ళు, పట్టు పరికిణీలు, కాలి అందెల సవ్వళ్ళు, పట్టుచీరల రెపరెపలు, పేరంటాళ్ళ హడావుడిలు, పసుపు కుంకుమల వాయినాలు, వాయినా ల్లోని రేగుపళ్ళు, చెరుకుముక్కలు, ఆకు వక్కలు...

ఇప్పుడేవీ ఈ దృశ్యాలు? నాగరి కత ఒక్కో సాంప్రదాయాన్నీ, ఒక్కో సందడినీ కబళించివేస్తోంది. యంత్రాల్లా మారిపోయిన మనుషులు స్పందనల్నీ, సున్నితమైన భావాల్నీ కూడా గుర్తించ లేనంతగా మొద్దుబారిపోతున్నారు.

పార్వతి దీర్ఘంగా నిట్టూరుస్తూ వంట చేయడంలో మునిగిపోయింది!

★★★

మిట్ట మధ్యాహ్నం పన్నెండు గంటలకి స్నానం చేసి టీవీ ముందు కూర్చున్న కొడుకుని భోజనానికి పిల్చింది పార్వతి.

''నీకు చెప్పడం మరచిపోయానమ్మా. స్టేట్స్ నుండి మా ఫ్రెండ్ వచ్చాడు. మా హాస్టల్ ఫ్రెండ్స్ అందరం ఈరోజు కలుస్తున్నాం. లంచ్, డిన్నర్ అన్నీ వైశ్రాయ్ హోటల్‌లోనే. సో, నేనిప్పుడు భోంచేయను. మీరిద్దరూ చేసె య్యండి'' రిమోట్‌తో టీవీ ఛానెల్స్ మారుస్తూ చెప్పాడు ఆనంద్.

''అదేవిట్రా ఆనంద్! పండగపూట ఇంట్లో భోంచేయకుండా, హోటల్‌లో తినడమేంటి?'' పార్వతి విస్తుబోయింది.

''ఎక్కడైతే ఏంటమ్మా? ఒకే నేను వెళ్తున్నాను. రాత్రి నేనొచ్చేసరికి లేట్ అవుతుంది. మీరు భోంచేసి పడుకోండి'' అంటూనే ఆనంద్ లేచి షూ వేసుకు న్నాడు.

పార్వతికి ఏమనాలో తోచలేదు. కళ్ళప్పగించి కొడుకు వెళ్ళడాన్ని చూస్తూ వుండిపోయింది.

రాఘవరావు ఆమె భుజం మీద చెయ్యేసి, ''పద పార్వతీ, మనిద్దరం భోంచేద్దాం'' అన్నాడు అనునయంగా.

''పండుగ పూట కూడా మనిద్దరమేనా?'' పార్వతి జాలిగా అంది.


''వుండు. ఈ వీధిలో వాళ్ళనందర్నీ భోజనానికి పిలుచుకొస్తాను. అప్పుడు నీకు కావలసినంత సందడి, ఒళ్ళు హూనమయ్యే పని కూడా!'' రాఘవరావు డైనింగ్ టేబుల్ మీద ఇద్దరికీ ప్లేట్లు పెడుతూ అన్నాడు.

''చాల్లెండి బడాయి. నా ఉద్దేశ్యం పిల్లలు కూడా వుంటే సరదాగా వుండేది అని..''

''పిచ్చి పార్వతీ! మన పిల్లలింకా చిన్న పిల్లలనుకున్నావా? ఇంకా నీ కొంగు పట్టుకు తిరగడానికి. మనతో కూర్చుని టైమ్ స్పెండ్ చేసే ఇంటరెస్ట్ వాళ్ళకి లేదు. వాళ్ళ లైఫ్‌స్టైల్ వేరు. వాళ్ళ టేస్టులు వేరు. అన్నట్టు పాయసం చాలా బావుందోయ్'' రాఘవరావు మరికాస్త పాయసం ప్లేట్లో వడ్డించుకుంటూ అన్నాడు.

పార్వతి అన్యమనస్కంగా నాలుగు మెతుకులు తిని లేచింది.

తన చిన్నతనంలో పండగనాడు ఇల్లెలా వుండేది? పెళ్ళో, పేరంటమో జరుగుతున్నంత సంబరంగా వుండేది. పెళ్ళిళ్ళు అయి అత్తగారిళ్ళకు వెళ్ళిపో యిన ఆడపిల్లలు, ఉద్యోగాలకి దూరప్రాంతాలకి వెళ్ళిన కొడుకులు, కోడళ్ళు, అల్లుళ్ళు, మనవళ్ళు, మనవరాళ్ళు వీళ్ళందరి రాకతో ఇల్లు కళకళ లాడిపోయేది. అందరూ కలసి కూర్చుని ఛలోక్తులు విసురుకుంటూ సరసా లాడుకుంటూ, సరదాగా భోజనాలు చేస్తుంటే, అమ్మ అందర్నీ కళ్ళ నిండుగా తృప్తిగా చూసుకునేది.




ఇక అలాంటి దృశ్యాలు కనబడ వేమో! ఎక్కడికక్కడ వేరుపడిపో యిన కాపురాలు, సఖ్యత లోపించిన సంసారాలు, దూరదేశాలకి వలసపో తున్న బంధాలు, బంధువుల మధ్య ఏర్పడుతున్న కక్షలు, కార్పణ్యాలు... ఇదంతా ఎటు దారి తీస్తోంది?

కుటుంబ వ్యవస్థ బీటలువారు తోంది. బాంధవ్యాలు బలహీనమైపో తున్నాయి. ప్రేమాభిమానాల పునా

దులు కదలిపోతున్నాయి. వచ్చేతరం నా ఈ సంసారబంధాలు ఇంకెంత అధ్వాన్నంగా ూర వుతాయో?

ఆలోచించడానికే భయమేసినట్లు ్వతి గట్టిగా కళ్ళు మూసుకుంది.

★★★

జనవరి నెల సాయంకాలపు చిరుగాలి ్జా జాల పరిమళాలను మోసుకుంటూ అల అల లుగా తేలివస్తోంది. పడమటి దిక్కున ఆకా ంలో భోగిమంట వేసినట్టు నారింజ వర్ణంతో ఫలి స్తోంది.

డాబా మీదకి పాకిన సన్నజాజి పూల ేసి, అక్కడే కూర్చుని మాల కడుతున్న పార్వ దగ్గ రకి వచ్చి కూర్చున్నాడు రాఘవరావు.

''ఏవిటి? ఈవేళప్పుడు ఇంట్లో వు రు. వాకింగ్‌కి వెళ్ళలేదా?'' తన పక్కనే కూర్చు భర్త వైపు చూస్తూ ప్రశ్నించింది.

''నీతో కాస్సేపు ముచ్చట్లు చెబుదా ని'' రాఘవరావు ఆమె ముఖంలోకి చూసి నవ తూ అన్నాడు.

ప్రొద్దుటి నుండీ అతను భార్య వాలక శ్శ బ్దంగా గమనిస్తూనే వున్నాడు. కొత్తతర ని మార్పుల్ని, పెరిగిన వేగాన్ని జీర్ణించుకోలే ఆమె అవస్థని చూసి జాలిపడ్డాడు కూడా!

''మన చుట్టుపక్కల ఇళ్ళల్లో చాలామం పసి పిల్లలు వున్నారండి. ఒకళ్ళు కూడా భో ళ్ళు పోసి పేరంటం పిలవలేదేంటో. పైగా చ గా సింగారించుకుని కొత్తచీరలు కట్టుకుని మొ మా పెళ్ళాలు ఎవరి మానాన వాళ్ళు తాళాలేసుక ళ్ళి పోయారు. చూడండి కావాలంటే-ఆ ఎదు ల్లు, ఈ పక్క ఇల్లు అన్నీ తాళాలే.'' పార్వతి మ ట్లో ఆశ్చర్యం.

''నీకంత సరదాగా వుంటే ఆ భోగి ్వో నాకే పోసి నీ ముచ్చట తీర్చుకోరాదూ?'' ీ యస్‌గా అన్నాడు రాఘవరావు.

పార్వతి ఫక్కుమని నవ్వింది.

డాబా మీదకి వాలిన కొబ్బరాకు ఒక ఆ దృశ్యాన్ని చూసి ఆనందించినట్టు సుతారంగా కదిలి వారికి వింజామ రైంది.

రాఘవరావు భార్య నవ్వుని ఆనం దంగా చూసాడు. ఆ నవ్వులోని నిష్క ల్మషానికి ముగ్ధుడయ్యాడు.


''హమ్మయ్య! ఇంతసేపటికి నవ్వావా? ప్రొద్దుటి నుండీ ఏదో పోగొ ట్టుకున్నట్టు ముఖం పెట్టుకు తిరి గావు. మనకేం లోటు చెప్పు? పిల్లలకి మంచి చదువులు చెప్పించి పెంచి పెద్ద చేసాం. ఉన్న ఒక్క ఆడపిల్లకీ మంచి సంబంధం చూసి చేసాం. అబ్బాయికి మంచి ఉద్యోగం వచ్చింది. ఏ సమస్యలూ లేకుండా హాయిగా వున్నాం కదా అప్పుడప్పుడలా దిగు లుగా వుంటావెందుకూ?'' అన్నాడు బుజ్జగిస్తున్న ట్టుగా.

''అది కాదండీ... అమ్మాయి మనకి దగ్గర్లోనే వుండి, పండగలకీ పబ్బాలకీ వస్తూపోతూ వుంటే బావుండేది. అది ఎక్కడో దూరంగా అమెరికాలో వుంది. అబ్బాయేమో స్నేహితులంటూ ఇంటిప ట్టున వుండడు. ఇప్పుడే ఇలా వుంటే, రేపు వాడి పెళ్ళి అయాక ఎప్పుడో తప్ప కంటికి కనిపించ డేమో'' పార్వతి బెంగగా అంది.

''అది ఇప్పటి పరిస్థితుల దృష్ట్యా సహజమే పార్వతి. పెళ్ళిళ్ళయ్యాక ఎవరి జీవితాలు వాళ్ళవి. ఎవరి సంసారాలు వాళ్ళవి. వాళ్ళ పన్లు చూసుకో డానికే వాళ్ళకి తీరికుండదు. ఇక మన దగ్గర గడ పడానికి టైమెక్కడ వుంటుంది చెప్పు?'' భార్యకి వాస్తవాన్ని విప్పి చెప్పేందుకు ప్రయత్నిస్తూ అన్నాడు.

''మీరు కూడా అలా మాట్లాడతారేంటి? అప్పట్లో మనం మన ఊరుకి అప్పుడప్పుడూ వెళ్ళి సరదాగా గడిపేవాళ్ళం కదా? ఇప్పుడు వీళ్ళకేనా అంత తీరిక లేంది?'' పార్వతి కోపంగా అంది.

''ఆరోజులు వేరు పార్వతీ! అప్పుడు జనం స్థిమితంగా బ్రతికేవారు. ఇప్పుడు వేరు. జీవన వేగం విపరీతంగా పెరిగింది. ఆ వేగానికి తగ్గట్టు నేటితరం పరుగులు పెడుతోంది. ఆ పరుగుల్లో పడి, పండుగలు ఎలా వస్తున్నాయో, ఎలా వెళ్ళిపో తున్నాయో ఆలోచించే తీరిక ఇప్పటి తరానికి లేదు. ఒకప్పుడు జనం చల్లచల్లగా, పచ్చపచ్చగా బ్రతికిన రోజులుండేవంటే, వీళ్ళకి ఆశ్చర్యంగా వుంటుంది. నువ్వు చెబుతున్న భోగిపళ్ళు, బొమ్మల కొలువులు, పేరంటాలు, హరిదాసులు, భోగిమంటలు వగైరా పదాలన్నీ ముందు తరాలకి తెలియను కూడా తెలియవు. అయినా పార్వతీ- ఇప్పటితరం పిల్లల్లోనే కాదు మార్పు వచ్చింది, నిన్నటి తరం వాళ్ళలో కూడా మార్పు వచ్చింది.




ఇప్పుడు నీలా సందడి కోసం ఎవరూ తాపత్రయప డటం లేదు తెలుసా? కూతుళ్ళని అల్లుళ్ళని, కొడుకులనీ కోడళ్ళని పండుగపూట భోజనాలకి పిలిచే ఓపిక, సరదా ఇప్పుడెవరికీ లేవు. కారణాల నేకం-

ఎవరికి వారే పండగ పూట ఓపిక వుంటే ఇంత వుడకేసుకుని తినడం, లేదా బయటికి వెళ్ళి తినడం తప్పించి, కుటుంబం అంతా కలిసి గడపా లని ఎవరూ తహతహలాడిపోవడం లేదు. మన పక్కింటి కామాక్షమ్మగారినే చూడు. నిన్న నీతో ఏమంది? ''పక్క వూళ్ళోనే వున్న కూతుర్నీ అల్లుణ్ణీ పండక్కి రమ్మని పిలవలేదా'' అని నువ్వడి గితే, ''వాళ్ళందర్నీ కూర్చోబెట్టి చాకిరి చేసే ఓపిక నాకు లేదు బాబూ..'' అన్లేదూ ఆవిడ?

వెనుకటి రోజులు కావు పార్వతీ ఇవి! కాలం మనుషుల్లో, వారి ఆలోచనాపంథాల్లో చాలా మార్పులు తెచ్చింది. పెరిగిన జీవనవేగం మనుషుల మనస్తత్వాల్లో స్వార్థాన్ని పెంచింది. అప్పటిలా ఇప్పుడూ వుండాలని నువ్వు కోరుకోవడంలో అర్థంలేదు పార్వతీ! తరాల మధ్య అంతరాలు, కాలం తెస్తున్న మార్పుల్ని అర్థం చేసుకుని అంగీక రించి వాటికనుగుణంగా మనమూ నడుచుకోవాలే తప్ప, బాధపడ్డం ఒక రకంగా అవివేకమే'' చెప్పడం ఆపి, చిరుగాలికి చెదరిన భార్య ముంగు రుల్ని ప్రేమగా సవరించాడు రాఘవరావు.

పార్వతి ఏం మాట్లాడలేదు. భర్త భుజం మీద తలవాల్చి దీర్ఘంగా నిట్టూర్చింది.

నిత్యకళ్యాణం పచ్చతోరణంలా కళకళలాడిన ఆరోజులు ఇక తిరిగి రావనుకుంటే ఆమెకి ఎంత కాదనుకున్నా బాధగానే అనిపించింది. ఈ కాలం పిల్లలకి పండగలు జరుపుకోడానికేనా? మాట్లాడు కోడానికి కూడా తీరిక లేందంటున్నారు.

తమ రాకని పట్టించుకోని ఈ మనుషులని చూసి, పండుగలు చిన్నబుచ్చుకుని, మౌనంగా తలొంచుకుని వెళ్ళిపోతున్నాయి. ఇంకా ఆ జ్ఞాప కాలు పట్టుకొని వేళ్ళాడే తనలాంటి వాళ్ళకి.. ఆ మధురమైన జ్ఞాపకాలే ఓదార్పు అవుతున్నాయి. ఓ చిన్న నిట్టూర్పుతో మనసులోని ఘర్ష ణని బయటికి పంపిస్తున్నాయి. ఆ జ్ఞాపకాలే మనసులోని శూన్యాన్ని మరి పిస్తున్నాయి.

''పద పార్వతీ... అలా శివాలయం దాకా వెళ్ళొద్దాం'' భార్య చెయ్యి పట్టు కుని లేవదీస్తూ అన్నాడు రాఘవరావు.

జ్ఞాపకాలిచ్చిన ఓదార్పుతో తేరు కున్న పార్వతి లేచింది.

''పదండి వెళ్దాం'' అంటూ తెరిపి నపడ్డ మనసుతో భర్త వెనకే అడుగులే సింది!

★